# కాంగ్రెస్ పార్టీ నాయకులారా కబడ్దార్

**సామాన్యుడి అస్త్రం జనగామ** మా తెలంగాణ జాతిపిత కెసిఆర్, కేటీఆర్ ను విమర్శిస్తే చూస్తూ ఊరుకోము, మీరు మా అదినాయకుని కట్ అవుట్ కు ఉరితీశారు కానీ మా కెసిఆర్ ఒక్క పిలుపునిస్తే సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీని తరిమి తరిమి కొడతామని హెచ్చరించారు. జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు, నిన్న జనగామలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ప్రదర్శించిన అత్యుత్సాహం, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నేడు జనగామ ఆర్టీసీ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కట్ అవుట్ లను ఉరి తీసి, హార్పిక్ తో కట్ అవుట్ లను కడిగి నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో జనగామ టౌన్ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు అనంతరం మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో అశోక్ నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలు ఉద్యోగులకు ఇచ్చిన హామీ ఏమయిందని, రేవంత్ రెడ్డి ఇచ్చిన 420 హామీలను పక్కనబెట్టి ప్రతీ క్షణం కెసిఆర్, కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని, ఇకనుండి ఆ మాటలను సాహించేది లేదని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకటి తిడితే మేము ఈకార్యక్రమంలో జిల్లా యూత్ నాయకులు ఎండి.అన్వర్, తిప్పారపు విజయ్ ,ఎండీ జానీ, నల్ల వినోద్,నోముల శ్రవణ్ , చెన్నూరి వంశీ, కన్నారపు వంశీ, కర్రె అరుణ్,



ఇరుగు సిద్ధులు, ప్రశాంత్ ,ఎండి. రిజ్వాన్, నర్ర నవీన్, కన్నెబోయిన నరేష్, ప్రసాద్ , ఎండి యాకుబ్, హంజాద్, యాకూబ్, దండు ఉపేందర్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు ఆహ్వానం కమిటీ



**సామాన్యుడి అస్త్రం అశ్వరావుపేట :** రాత్రి జిఎల్ఎస్ జెఎసి కమిటీ సభ్యులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,జాక్ చైర్మన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కలిసి ఈ నెల 12వ తేదీన కొత్తగూడెం క్లబ్ లో జరిగే సర్పంచ్-ఉప సర్పంచ్ సన్మాన మహోత్సవ అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ బానోత్ రమేష్,వైస్ ఛైర్మన్ లావుద్య ప్రసాద్,అధికార ప్రతినిధి లు భట్టు ఝుంకీలాల్,లావూరి శ్రీను,రవి రాథోడ్,కోశాధికారి భూక్యా మంగిలాల్,ప్రధాన కార్యదర్శి బర్మావత్ హరి నాయక్,జాయింట్ సెక్రటరీ లు జర్పుల ఉపేందర్,జర్పుల లచ్చు నాయక్,ఆర్గనైజింగ్ సెక్రటరీ లు లావుద్య పూర్ణ(పెద్ద తండా సర్పంచ్),మూడ్ బాలు,బానోత్ సక్రు,మాలోత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## తీన్మార్ మల్లన్న పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు

-టిఆర్పి జిల్లా అధ్యక్షులు తుప్పతి బిక్షపతి కురుమ

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై జాగృతి అధ్యక్షురాలు కవిత అనుచరులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తుప్పతి బిక్షపతి కురుమ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో టిఆర్పి జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తుప్పది శ్వేత లతో కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం ఏర్పాటు చేసే దిశగా తీర్మానం మల్లన్న ఉద్యమం చేస్తున్నాడని, అలాంటి వ్యక్తిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అనుచరులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఎలాంటిదో ప్రజలందరికీ తెలుసని, కెసిఆర్ కవితను కుటుంబం నుంచి ఎందుకు వేలేశారో అందరికీ తెలుసని అన్నారు. తీన్మార్ మల్లన్న అంటే ఒక వ్యక్తి కాదని బిసి ఉద్యమ శక్తి అని, అగ్రవర్ణ రాజకీయాలకు చెక్ పెట్టి నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, అందుకే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాజ్యాధికారం రావాలని ఉద్దేశంతో తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీని



స్థాపించడం జరిగిందని, పార్టీలో వేలాది చేరికలు రాష్ట్ర నలుమూలల నుంచి ఉప్పొంగుతున్న బీసీ చైతన్యాన్ని ఇక ఎవరు ఆపలేరని, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. బహుజనులకు రాజకీయాల్లో నిజమైన ప్రాతినిధ్యం, అధికారంలో భాగస్వామ్యం కల్పించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యం అని పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న పై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, మల్లన్న వెనుక ఈరోజు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీలు అందరూ ఏకమై ఉన్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీదే అధికారంమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగ ఉపాధ్యక్షుడు మల్కి సంపత్ కుమార్, మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ బాబా, పరశురాము తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు కానిపర్తి క్రీడాకారుల ఎంపిక

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హన్మకొండ జిల్లా,కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామానికి చెందిన ఐదుగురు క్రీడాకారులు జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. కానిపర్తి గ్రామానికి చెందిన సందెల అజయ్, కథర్ల గణేష్, పొలబోయిన వికాస్, కన్నెబోయిన సిద్ధార్థ లు అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ కు ఎంపికైనట్లు కాకతీయ యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ పీ. మధు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, అదే గ్రామానికి చెందిన సీనియర్ క్రీడాకారుడు, కోచ్ దాసరి రమేష్ గారి ప్రథమ పుత్రుడు దాసరి రాజు, జేఎన్టీయూ హైదరాబాద్ యూనివర్సిటీ కి ప్రాతినిధ్యం వహిస్తూ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. ఈ జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఈ నెల 14 నుంచి 17 వరకు చెన్నై లో నిర్వహించబడనున్నాయి. ఒకే గ్రామం నుంచి ఐదుగురు క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల సీనియర్ క్రీడాకారులు రమేష్, కుమార్, శ్రీనివాస్ లతో పాటు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## గ్రామ ప్రజలు 52 మంది విరాళాలు సేకరించి 45,000రూపాయలు. కొర్ర చరణ్ నాయక్ కుటుంబానికి అందించారు



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా.గానుగుపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని కొర్రతండ వాస్తవ్యులైన కొర్ర బాలరాజు కుమారుడు కొర్ర చరణ్ నాయక్ నిన్నటి రోజున్న చనిపోవడం జరిగింది వారి కుటుంబానికి ఈ విషాద సమయంలో తోచినంత సహాయం చేయాలనే ఉద్దేశంతో గ్రామ పెద్దలు, నాయకులు, స్నేహితులు మరియు శ్రేయోభిలాషులు సుమారు 52 మంది అందరి సామర్థ్యానికి తగ్గట్టు హృదయపూర్వకంగా విరాళాలు 45,000రూపాయలు అందించారు. ఎవరి స్థాయికి తగ్గట్టు వారు చేసిన ఈ సహాయం కొర్ర చరణ్ నాయక్ కుటుంబానికి ఈ కఠిన సమయంలో కొంత ధైర్యం, ఆసరాగా నిలిచింది. సహాయం చేసిన వారి పేర్లు మరియు వారు అందించిన మొత్తశీ వివరంగా ఇవ్వబడ్డాయి ఈ సహాయానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ కొర్ర చరణ్ నాయక్ కుటుంబ సభ్యుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో శ్రీ సాయి చంద్ర ఫౌండేషన్ చైర్మన్ ఇరుగు సిద్దులు, ఉప సర్పంచ్ కొర్ర శంకర్ ,మాజీ ఎంపీటీసీ కవిత కాల్ రామ్, బిఆర్ఎస్ మైనార్టీ మండల అధ్యక్షుడు యాకుబ్ పాషా ,కన్నేబోయిన నరేష్, దడిగ జంపన్న, కొర్రతండ వాసులు విష్ణు ,జగన్ ,రవి, రంగ్యా, నరేష్ ,రాజు శంకర్,నందు తదితరులు పాల్గొన్నారు

## హుకుంపేట మండల్ హెడ్ క్వార్టర్‌లో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేత

మరమ్మత్తులు

స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు కోసం పవర్ కట్




**ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు విద్యుత్ అంతరాయం ప్రజలు సహకరించాలి :** హుకుంపేట సర్పంచ్ సమిడ పూర్ణిమసామాన్యుడి అస్త్రం హుకుంపేట: హుకుంపేట మండల్ హెడ్ క్వార్టర్‌లో విద్యుత్ వ్యవస్థను మరింత సురక్షితంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దే దిశగా కీలక చర్యలు చేపట్టనున్నట్లు గ్రామ సర్పంచ్ సమిడ పూర్ణిమ తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యుత్ మరమ్మత్తుల పనులు మరియు కొత్త స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు కార్యక్రమాలు నిర్వహించనున్న కారణంగా, ఆదివారం రోజున విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ప్రకటించారు. ఈ నెల జనవరి 11, 2026 (ఆదివారం) న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు హుకుంపేట మండల్ హెడ్ క్వార్టర్ పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని స్పష్టం చేశారు. గ్రామంలో పాతబడిన విద్యుత్ లైన్లకు మరమ్మత్తులు చేపట్టడం, భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడం, అలాగే రాత్రి వేళల్లో ప్రజలకు వెలుగుతో పాటు భద్రత కల్పించే విధంగా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయడం ఈ పనుల ప్రధాన ఉద్దేశమని సర్పంచ్ వివరించారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే భవిష్యత్తులో విద్యుత్ అంతరాయాలు తగ్గడమే కాకుండా, గ్రామం మరింత సురక్షితంగా మారుతుందని ఆమె పేర్కొన్నారు. అందువల్ల హుకుంపేట మండల్ హెడ్ క్వార్టర్ పరిధిలో నివసిస్తున్న గ్రామ ప్రజలు, వ్యాపార సంస్థలు, కార్యాలయాలు ఈ విద్యుత్ నిలిపివేత విషయాన్ని ముందుగానే గమనించి, తమ అవసరాలకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సర్పంచ్ సమిడ పూర్ణిమ కోరారు. అభివృద్ధి కోసం తాత్కాలిక అసౌకర్యాన్ని సహనంతో స్వీకరించి, పనుల నిర్వహణకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధి దిశగా చేపట్టిన ఈ చర్యలకు ప్రజల సహకారమే ప్రధాన బలం అని సర్పంచ్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సంస్కృతిసందేశాల సమ్మేళనం

జి. మాడుగుల స్కూల్‌లో విద్యార్థులతో ఘనంగా సంక్రాంతి

సంబరాలు పాఠశాల చైర్మన్ లకే రామకృష్ణ

**సామాన్యుడి అస్త్రంఅల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా జి. మాడుగుల మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సంక్రాంతి సంబరాలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. పాఠశాల చైర్మన్ లకే రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సమిష్టిగా ఈ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ముందస్తుగా నిర్వహించిన ఈ సంక్రాంతి కార్యక్రమాల్లో భోగి మంటలు వెలిగించారు. పండుగ ప్రాధాన్యతను ఉపాధ్యాయులు పిల్లలకు వివరించగా, మొగ్గల పోటీ, దింసా కార్యక్రమాలతో విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన జి. మాడుగుల మండల ఎస్ఐ బోనంగి సాయిరామ్ విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదువుతూ మంచి



భవిష్యత్తును నిర్మించుకోవాలని హితవు పలికారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వపడేలా ప్రవర్తించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం పాఠశాల చైర్మన్, ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులు కలిసి ఎస్ఐను సాలువతో మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ సహకరిస్తుందని ఎస్ఐ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి సభ్యులు కొర్ర చిన్నబ్బాయి, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. పండుగ సంబరాలతో పాటు సమాజహిత సందేశాలు కలిసిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నైతిక విలువలు, సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## మరిపుట్టుమర్రిపాలెంలో త్రాగునీటి కష్టాలకు పరిష్కారం

గూడ పంచాయితీలో ప్రారంభమైన మంచినీటి ట్యాంక్

గూడ సర్పంచ్ కంబిడి సరోజ కుమారి, అరకు ఏ ఏం సి, చైర్మన్ కంబిడి జ్ఞాన ప్రకాష్,

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం గూడ పంచాయితీ పరిధిలోని మరిపుట్టు మర్రిపాలెం గ్రామంలో ప్రజల చిరకాల త్రాగునీటి సమస్యకు పరిష్కారంగా నిర్మించిన మంచినీటి ట్యాంక్‌ను సర్పంచ్ కంబిడి సరోజ కుమారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ట్యాంక్ ప్రారంభ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ, పంచాయితీ పరిధిలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. త్రాగునీరు, రహదారులు, పారిశుధ్యం, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. అరకు ఏఎంసి వైస్ చైర్‌పర్సన్ కంబిడి జ్ఞాన ప్రకాష్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే తమ పని దిశ అని స్పష్టం చేశారు. గ్రామీణాభివృద్ధికి పంచాయితీలతో కలిసి నిత్యం ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తామని, పంచాయితీ అభివృద్ధి



కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ చుంచు వెంకటరమణతో పాటు గ్రామ పెద్దలు కంబిడి అప్పారావు, జి. మత్సలింగం రాజు, చుంచు రాజబాబు, తుడుము వెంకట్రావు, పాంగి త్రినాథ్, చుంచు మత్స్యలింగం, కె. ఆనంద్, కె. కోటి బాబు, కురిడే బొంజు బాబు, టి. బాబురావు, యు. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, పెద్దలు, సచివాలయం సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మంచినీటి ట్యాంక్ ప్రారంభంతో మరిపుట్టు మర్రిపాలెం గ్రామంలో త్రాగునీటి సమస్య శాశ్వతంగా తొలగుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తూ పంచాయితీ పాలకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏజెన్సీ ప్రాంతాలకు పర్యాటక బంగారు భవిష్యత్

నెల రోజుల్లో డీపీఆర్‌డ కొత్త టూరిజం హబ్‌ల అభివృద్ధికి ఏపీ టూరిజం బోర్డు కీలక తీర్మానం



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో తేదీ 8న నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ టూరిజం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో పాల్గొన్న ఏపీ టూరిజం డైరెక్టర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు , నేడు జరిగిన మరో బోర్డు సమావేశంలో ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిపై కీలక తీర్మానం ప్రవేశపెట్టారు. కొత్త పర్యాటక ప్రాంతాలకు ఊపిరి ఏజెన్సీ ప్రాంతాల్లోని దారకొండ జలపాతం, దారాలమ్మ గుడి, లంబసింగి రిసార్ట్స్, గుర్రాయి జలపాతం, వంజంగి, మేఘాలకొండ, తారాబు జలపాతం, అక్కచెల్లెళ్ల గుమ్మి వంటి అపార ప్రకృతి సౌందర్యం కలిగిన ప్రాంతాలను కొత్త పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని బోర్డు ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ ప్రాంతాల అభివృద్ధికి నెల రోజుల్లో డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్,) సమర్పించి, తక్షణమే పనులు ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీనివల్ల స్థానిక గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, ఏజెన్సీ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి కొత్త దారులు తెరుచుకోనున్నాయి. టూరిజానికి పారిశ్రామిక హోదా సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి ఇదే సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రాబోయే ఐదు సంవత్సరాల్లో దేశంలోనే అగ్రశ్రేణి టూరిజం హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో నూతన ప్రణాళికలను రూపొందిస్తున్నారని బోర్డు సభ్యులు వెల్లడించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన 'ఆవకాయ అమరావతి' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొని, రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉన్నతాధికారుల భాగస్వామ్యం ఈ కీలక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ ఎండీ అమరపాలి, ఏపీ టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ , ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ డైరెక్టర్ అమరపాలి పలువురు ఉన్నతాధికారులు, బోర్డు సభ్యులు పాల్గొన్నారు. పర్యాటకంతో అభివృద్ధి అదే లక్ష్యం ప్రకృతి సంపదతో నిండిన ఏజెన్సీ ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ తీర్మానం ఆ దిశగా ఒక చారిత్రాత్మక అడుగుగా అభివర్ణిస్తున్నారు.

# ఖమ్మంలో పిడిఎస్ యూ 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

వీణవంకలో మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** ఖమ్మం పట్టణంలో జనవరి 23, 24, 25 తేదీల్లో జరగనున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ) 23వ తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిడిఎస్ యూ నాయకులు పిలుపునిచ్చారు. వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట పిడిఎస్ యూ వీణవంక మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ వీణవంక మండల అధ్యక్షుడు దుగ్యాల సందీప్, కార్యదర్శి కేతిరి అరుణ్ మాట్లాడారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెస్ కాస్మోటిక్ చార్జీలను సకాలంలో చెల్లించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని, వాటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన పథకం బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, కేజీబీవీల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్ యూ నిరంతరం ఉద్యమాలు చేపడుతోందన్నారు. ఖమ్మంలో జరగనున్న 23వ రాష్ట్ర మహాసభల్లో ఇప్పటివరకు జరిగిన ఉద్యమాలను సమీక్షించి, భవిష్యత్ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు



రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అక్షిత్, సాయి, కార్తీక్, అరవింద్, చరణ్, మహేష్, అఖిల్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ) వీణవంక మండల కమిటీ

## జమ్మికుంట ఫ్లైఓవర్‌పై కంకర లారీల అడ్డగోలు ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** జమ్మికుంట పట్టణంలోని ఫ్లైఓవర్‌పై తార్పాల్ కవర్ లేకుండా కంకర లారీలు యథేచ్ఛగా తిరుగుతుండటంతో ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. ముఖ్యంగా కొత్తపల్లిజమ్మికుంట మార్గంలో లారీలు వెళ్తున్నప్పుడు కంకర రాళ్లు రోడ్డుపై పడుతూ వెనుక ప్రయాణించే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఫ్లైఓవర్‌పై వేగంగా దూసుకెళ్తున్న కంకర లారీల నుంచి రాళ్లు జారిపడి ద్విచక్ర వాహనదారులపై పడుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు వాహనాల టైర్లు పంక్చర్ కావడం, రాళ్లు తాకి అదుపు తప్పే పరిస్థితులు తలెత్తుతున్నాయని వాపోతున్నారు. ఏ చిన్న నిర్లక్ష్యం జరిగినా భారీ ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. నిబంధనల ప్రకారం కంకర, ఇసుక వంటి నిర్మాణ సామగ్రిని తార్పాల్ కవర్‌తోనే రవాణా చేయాల్సి ఉండగా, సంబంధిత అధికారులు పర్యవేక్షణ లోపంతో లారీ యజమానులు నిబంధనలను బేఖాతరు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించి తార్పాల్ లేకుండా వెళ్లే లారీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, జరిమానాలు విధించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఫ్లైఓవర్‌పై ప్రమాదాలు జరగకముందే అధికారులు చర్యలు చేపట్టి ప్రయాణికుల భద్రతకు భరోసా కల్పించాలని జమ్మికుంట ప్రజలు కోరుతున్నారు

## సంక్రాంతి పండుగకు ప్రత్యేక రైలు

న్దీూఖ్ఘ= స్పెషల్‌కు వారాంతాల్లో సేవలు



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** సంక్రాంతి పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక రైలును నడుపుతోంది. హైదరాబాద్‌సిర్పూర్ కాగజ్‌నగర్ మధ్య 07469/07470 నంబర్లతో న్దీూఖ్ఘ= స్పెషల్ రైలు సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్రత్యేక రైలు ప్రతి శుక్రవారం మరియు శనివారాల్లో హైదరాబాద్ దక్కన్ (న్దీ) స్టేషన్ నుంచి ఉదయం 7:55 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2:15 గంటలకు సిర్పూర్ కాగజ్‌నగర్ (ూఖ్ఘ=) చేరుకుంటుంది. మొత్తం ప్రయాణ సమయం సుమారు పదిహేరు గంటలుగా ఉండనుంది. సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరుగుతున్న నేపథ్యంలో, రద్దీని తగ్గించడంతో పాటు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించడమే లక్ష్యంగా రైల్వే అధికారులు ఈ ప్రత్యేక రైలును ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ప్రాంతాల ప్రయాణికులకు ఈ రైలు ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. పండుగ రద్దీ దృష్ట్యా ప్రయాణికులు ముందుగానే రిజర్వేషన్ చేసుకోవాలని రైల్వే అధికారులు సూచిస్తున్నారు. ఈ ప్రత్యేక రైలు సేవలతో సంక్రాంతి ప్రయాణాలు మరింత సులభతరం కానున్నాయి

# జమ్మికుంట కేరళ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

తెలంగాణ సంప్రదాయాలకు వేదికైన పాఠశాల ప్రాంగణం

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** జమ్మికుంట పట్టణంలోని కేరళ పాఠశాలలో ముందస్తుగా నిర్వహించిన సంక్రాంతి పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పాఠశాల ప్రాంగణం మొత్తం పల్లె వాతావరణాన్ని తలపించేలా ముస్తాబు చేయడంతో పాటు సంప్రదాయ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులు హరిదాసుల వేషధారణలు, గంగిరెద్దుల ప్రదర్శనలు, భోగిమంటలతో సంక్రాంతి పండుగ విశిష్టతను చాటారు. చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణలో చేసిన సాంస్కృతిక నృత్యాలు, పాటలు, కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, జానపద కళారూపాలు పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చాయి. పల్లె జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలను ప్రత్యక్షంగా చూపించేలా కార్యక్రమాలు రూపుదిద్దుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కే.ఎస్. బెన్ని మాట్లాడుతూ, తెలంగాణ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలపై పిల్లలకు అవగాహన కల్పించడం నేటి ఆధునిక సమాజంలో అత్యంత అవసరమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించడమే కాకుండా సృజనాత్మకతను కూడా అభివృద్ధి చేస్తాయని ఆయన



అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు

## సీఎం కప్2025 టార్చ్ ర్యాలీ ఘనంగా నిర్వహణ



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్:** హన్మకొండ జిల్లా,కమలాపూర్ మండలంలోని అంబాలగూడూర్, కమలాపూర్, శనిగరం గ్రామాల మీదుగా సీఎం కప్2025 టార్చ్ ర్యాలీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించరు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ, విద్యార్థులు సెల్‌ఫోన్లకు బానిసలు కాకుండా శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కోసం క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడల్లో రాణించేలా విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఆ ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, సీఎం కప్ టార్చ్ ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, సర్పంచ్ పబ్బు సతీష్, ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్, గుండపు చరణ్ పటేల్, పోడేటి బిక్షపతి, డైరెక్టర్ జనగాని శివకృష్ణ, విష్ణుదాసు వంశీధర్ రావు, దూడ శ్రీకాంత్, శనిగరం రమేష్, పుల్ల శోభన్ బాబు, భాష బోయిన రమేష్, అనిల్, మనీష్, శివానందంతో పాటు ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జనగామ అమ్మ క్యాంటీన్ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రిలో అన్నదాన కార్యక్రమం

కాలే రిషి యాదవ్ పుట్టినరోజు సందర్భంగా





**సామాన్యుడి అస్త్రం జనగామ** కాలే రిషి యాదవ్ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు కాలే లలిత శ్రవణ్ జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న కాలే రిషి యాదవ్ కి అమ్మ ఫౌండేషన్ టీం తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ప్రతి ఒక్కరూ సందర్భం ఏదైనా కానీ భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా మీ మీ గ్రామస్థాయి పట్టణస్థాయిలో ప్రజలు యువత ఏకతాటిపై సామాజిక సేవా కార్యక్రమాలు భాగస్వాములు కావాలని సమాజంలో మనలా జీవిస్తున్న నిరాశ్రయులకు అనాథ కుటుంబాలకు నిరుపేద కుటుంబాలకు అండగా నిలువాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవ కార్యక్రమంలో కాలే శ్రీహాన్ యాదవ్ అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడా రవి, బింగి నరసింహులు, కొయ్యడా విశ్వ, శ్రీకాంత్ ,వివేక్, తదితరులు పాల్గొన్నారు

## హన్మంతాపూర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సామాన్యుడి అస్త్రం జనగామ** హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాల లో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతి oooooప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి రంగవల్లులు పోటీలు దోహదపడతాయని సంక్రాంతి అందరి జీవితాలలో వెలుగు నింపాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే కాలాన్ని ఉత్తరాయన పుణ్యకాలంగా తెలుగు ప్రజల పెద్ద పండుగ సంక్రాంతి అని, ఆరుగాలం శ్రమించిన పంట తమ చేతికి వచ్చాయని ఆనందంతో రైతులు అందరితో పంచుకొనే పండుగ సంక్రాంతి అని, ఈ సందర్భంగా భోగి మంటలు, బొమ్మలకొలువు, పొంగలి, చిన్నపిల్లలకు భోగి పండ్లు పోశారు. ఈ పండుగ ఆధ్యాత్మికతతో పాటు మానవ సంబంధాలు సాహోర్ధము పండుగల సత్సంప్రదాయాల్లో కలిసి ఉంటుందని, మన ప్రతి సంప్రదాయం వెనుక అనేక అర్థాలు అంతర్థాలు రహస్యాలు ఉంటాయని వాటి విలువలను తెలుసుకొని





అవి చేసుకుంటే మనకు మార్గదర్శకులు అవుతారని ఆకాంక్షించారు .విద్యార్థులు గాలిపటాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ దూసరి కీర్తన ఉపాధ్యాయులు తుమ్మ ఆరోగ్యమ్మ, పీ విద్యావతి అంగన్వాడీ టీచర్లు మమత, సంధ్య ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు

## మణుగూరు సింగరేణి మనుగడకు భరోసా

కార్మికుల హక్కుల కోసం పోరాటం ఆగదు

పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు పీకే ఓసి2 (ూఖ రాజ2) నందు నిర్వహించిన ఫిట్ మీటింగ్‌లో పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని ఐఎన్‌టీయూసీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మణుగూరులో సింగరేణి గనుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితిని గమనించి, గత అసెంబ్లీ సమావేశాల్లోనే సంబంధిత శాఖ మంత్రి లకు మరియు అధికారులకు ఈ సమస్యను గట్టిగా తన గళం వినిపించినట్లు తెలిపారు. సింగరేణి గనులు మూతపడకుండా తగిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వం స్థాయిలో చర్చలు జరిగాయని, కార్మికుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని వివరించారు. సుమారు వెయ్యి మంది కాంట్రాక్ట్ కార్మికులు, 1500 మంది ఓబీ వర్కర్లు ఈ సింగరేణి పైనే ఆధారపడి జీవిస్తున్నారని, ఈ గని మూతపడితే మణుగూరు ప్రాంతమే తీవ్ర సంక్షోభంలో పడుతుందని హెచ్చరించారు. ముందస్తు ఆలోచనతో, దూరదృష్టితో సింగరేణి గని జీవిత కాలాన్ని పొడిగించేందుకు అహర్నిశలు పోరాడుతానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం మరియు ఐఎన్‌టీయూసీ ఎల్లప్పుడూ కలిసి పనిచేస్తాయని, కార్మికులకు ఏ అన్యాయం జరిగినా తాను అండగా నిలుస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మీటింగ్ అనంతరం కార్మికులతో కలిసి సింగరేణి క్యాంటీన్‌లో అల్పాహారం చేసి, వారి సమస్యలను నేరుగా తెలుసుకున్న ఎమ్మెల్యే కార్మికులతో స్నేహపూర్వకంగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు త్యాగరాజన్, మణుగూరు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనార్టీ అధ్యక్షుడు రహీం భాష, విప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, దొడ్డ వెంకటప్పయ్య, పాలమూరు రాజు, జీవీ, బ్రాంచ్ కార్యదర్శి ఆదామ్ రావుస్, జీవరత్నం, రామారావు, అశోక్, అభిలాష్, సంతోష్ చరణ్, రామకృష్ణ, ఇతిహాస్ పాషా, బుర్ర వెంకటేశ్వర్లు,జే. శ్రీను, శ్రీనివాస్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల టెట్ పరీక్షను రద్దు చేయాలి

పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలి!!

నేడు దేశవ్యాప్తంగా నల్లబ్యాడ్జీలతో ప్రదర్శన

జాక్టో నాయకుల డిమాండ్




**సామాన్యుడి అస్త్రం:సిరిసిల్ల** కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్నభోజన సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ నిరసన ప్రదర్శన కు హాజరైన జాక్టో నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల , విద్యారంగ సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నేడు దేశవ్యాప్తంగా టీచర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్నారు.సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, జాతీయ పెన్షన్ పథకం రద్దు చేసి ఉద్యోగుల భద్రతకోసం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమికోపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని, అశాస్త్రీయమైన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలల విలీనం, మూసివేతను ఆపివేసి అందరికీ సమానమైన నాణ్యమైన విద్య అందించే కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.దఈ నిరసన ప్రదర్శన లో దాసరి రవీందర్ పాతూరి మహేందర్ రెడ్డి పాకాల శంకర్ గౌడ్ కోల సరిత కుమ్మరి మల్లేశం హజ్ నాయక్ తోకల సంధ్యారాణి ఆకుల శ్రీహరి తడిగొప్పుల సాంబయ్య జింగిటి సమ్మయ్య మిట్టపల్లి లక్ష్మీనారాయణ వేల్పుల మంజులత, తౌర్రికొండ సువర్ణ ప్రసన్న శ్రీలత గౌస్ తదితరులు పాల్గొన్నారు.

